PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 12-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 190 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## రూ.8.8 లక్షల కోట్ల భారీ ప్రాజెక్టులకు

# కేంద్ర కేబినెట్ ఆమోదం

- జల్ జీవన్ మిషన్ గడువును 2028 డిసెంబర్ వరకు పొడిగింపు
- రైల్వే నెట్ వర్క్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్
- రహదారి కనెక్టివిటీ, విమానాశ్రయ అభివృద్ధికి ప్రాధాన్యం
- కేంద్ర కేబినెట్లో కీలక నిర్ణయాలు



దేశాభివృద్ధికి సంబంధించి కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ.8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే. కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## స్పీకర్పై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో చర్చ



## లాభాల్లో స్టాక్

# మార్కెట్లు



ఇరాన్ యుద్ధం త్వరలో ముగియవచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలతో సానుకూల సంకేతాలు 640 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 233 పాయింట్లు పెరిగిన నిఫ్టీ సూచీలను మించి రాణించిన మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ షేర్లు

## చైనా ఎఫ్ డీఐలకు కేంద్రం

# గ్రీన్ సిగ్నల్!



భారత్ సరిహద్దును పంచుకునే దేశాల నుంచి వచ్చే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ బడ్జెట్ రూపకల్పనపై

# ప్రత్యేక దృష్టి

పజల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, పారిశ్రామిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సమగ్ర బడ్జెట్ రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.



మంగళవారం రాష్ట్ర సచివాలంయలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు భూగర్భశాఖల ఉన్నతాధికారులతో ప్రీ-బడ్జెట్ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో ఆయా శాఖల ప్రాధాన్యాలు, అమలులో ఉన్న కార్యక్రమాల పురోగతి, ఉపాధి అవకాశాల విస్తరణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, గనుల రంగ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించామన్నారు. ఈ సమావేశంలో మంత్రి గడ్డం వివేక్ తన సూచనలు తెలియజేశారు. ఆర్థిక శాఖతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు బడ్జెట్కు సంబంధించిన ప్రతిపాదనలు మరియు ప్రాధాన్య అంశాలను వివరించారు.

## రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత

# పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

- రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి



రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, హౌజింగ్, సమాచార శాఖలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పిస్తూ కీలక

## ప్రైవేటు ఆస్పత్రులపై మంత్రి

# దామోదర ఆగ్రహం

- అవయవ మార్పిడి చికిత్సలకు భారీగా పెరిగిన ధరలు
- ఆసుపత్రుల యాజమాన్యాలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం - ధరల నియంత్రణ ఉండాలని మంత్రి స్పష్టీకరణ



ప్రైవేటు ఆసుపత్రులలో అవయవ మార్పిడి చికిత్సల ధరలపై మంత్రి దామోదర్ రాజనరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో ట్రాన్స్ ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ ఆక్ట్ పాలసీ రూపకల్పనపై, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

## ప్రధానితో


# ఆర్. కృష్ణయ్య భేటీ!



- కుటుంబ సభ్యులతో ప్రధాన మంత్రి 30నిమిషాల చర్చ - బీసీ విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లలో విస్తరణకు కేంద్రానికి డిమాండ్లు - కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు, పోస్ట్- మెట్రిక్స్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ - దశలవారీగా అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు ప్రధాన మంత్రి హామీ

# ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్లో రగడ

- అభివృద్ధి పనులపై చర్చించాల్సిన కౌన్సిల్ రసాభాస
- కాంగ్రెస్పై కౌన్సిల్ వేదికగా చోటుచేసుకున్న పరిణామాలు
- ఇది స్థానిక రాజకీయాల్లో సంచలనం ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ వేదికగా మంగళవారం చోటుచేసుకున్న పరిణామాలు స్థానిక రాజకీయాల్లో సంచలనం సృష్టించాయి.



అభివృద్ధి పనులపై చర్చించాల్సిన కౌన్సిల్ సమావేశం కాస్తా కాంగ్రెస్ భాజపా కౌన్సిలర్ల మధ్య యుద్ధ క్షేత్రంగా మారింది. పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ మొదలైన వాగ్వాదం తీవ్రరూపం దాల్చి, ఇరువర్గాల మధ్య బాహాబాహీకి దారితీసింది. కౌన్సిలర్లు ఒకరి చొక్కాలు ఒకరు పట్టుకుని ఘర్షణకు దిగడంతో మున్సిపల్ కార్యాలయంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల తర్వాత ఏర్పడిన కొత్త కౌన్సిల్లో రాజకీయ విభేదాలు ఇంత త్వరగా రసాభాసకు దారితీయడం గమనార్హం. ఈ గందరగోళం మధ్యే మున్సిపల్ ఛైర్పర్సన్ బండారి అనూష తీసుకున్న నిర్ణయం నిప్పుకు ఆజ్యం పోసినట్లయింది. సభలో ఎలాంటి చర్చ జరగకుండానే, సభ్యుల నిరసనల మధ్య ఆమె 'అజెండా పాస్' అయినట్లు ప్రకటించి తన ఛాంబర్కు వెళ్లిపోయారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా, ఏకపక్షంగా అజెండాను ఆమోదించుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని భాజపా కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎ

## వెలుగుమట్ల నిరాశ్రయులకు

# ప్రభుత్వం తీపికబురు

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల నిరాశ్రయులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పేదలకు ఇంటిపట్టా, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా సర్వే నిర్వహించారు. భూదాన్ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారిలో అర్హులు ఎవరన్న దానిపై ప్రత్యేకంగా సర్వే చేశారు.మొత్తం 766 మంది బాధితులుండగా.. వీరిలో 412 మందిని అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. వీరిలో 311 మందికి ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు, మరో 101 మందికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సంపాదకీయం

## నితీశ్ నిష్క్రమణ సూచిస్తున్నదేమిటి?

రెండు దశాబ్దాల నాటి మాట. 2006 జనవరిలో హైదరాబాద్‌లోని బాలయోగి ఆడిటోరియంలో కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన సహచరుడు కేవీపీ రామచంద్రరావు రాత్రింబగళ్లు కష్టపడి ఈ ప్లీనరీని దిగ్విజయంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ హైదరాబాద్‌లో జరిగిన ఏర్పాట్లు చూసి పొంగిపోయారు. ఇక ఆ తర్వాత జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కేవీపీకి రాజ్యసభ సీటు ఖాయమేనని ఊహాగానాలు వచ్చాయి. అభ్యర్థుల ఎంపిక సమీపిస్తున్న సమయంలో ఒక రోజు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌ను అడిగినప్పుడు కేవీపీకే రాజ్యసభ సీటు వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. ఆ విషయం వార్తగా రాశాను. మరునాడు దిగ్విజయ్‌సింగ్‌ను మీడియా కలిసినప్పుడు 'కేవీపీకి రాజ్యసభ సీటు ఇస్తారని వార్త వచ్చింది కదా.. ఆయనకే ఇస్తున్నారా?' అని ఒక మిత్రుడు అడిగాడు. 'ఎవరు చెప్పారు మీకు.. ఇంతకీ కేవీపీ ఎవరు?' అని దిగ్విజయ్‌సింగ్ నవ్వుతూ అడిగారు. ఒక్క రోజులోనే కాంగ్రెస్ అధిష్ఠానం మూడ్ మారిపోయింది. వైఎస్ ప్రత్యర్థులు కొందరు ఢిల్లీలో అధిష్ఠానానికి లేనిపోనివి చెప్పి సోనియా మనసు మార్చేశారు. ఆ రోజుల్లో దాదాపు 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. ప్రతి చిన్న విషయానికీ వైఎస్ ఢిల్లీకి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. తన ఆత్మబంధువుకు రాజ్యసభ సీటు వచ్చేందుకు ఆయన మరో రెండేళ్లు వేచి ఉండాల్సి వచ్చింది.వైఎస్ నాటి పరిస్థితితో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత బలవంతుడనే చెప్పాలి. నాడు వైఎస్ తన కుడిభుజంకు రాజ్యసభ సీటు అడిగిన వెంటనే ఇప్పించలేకపోయారు కాని రేవంత్ వేం నరేందర్ రెడ్డికి సీటు ఇప్పించడంలో కృతకృత్యులు కాగలిగారు. కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో విశ్వాసపాత్రుడుగా ఉన్న వైఎస్ తన సోదరుడు వివేకానందరెడ్డిని రాజీనామా చేయించి తన కుమారుడు జగన్మోహన్‌రెడ్డికి కడప సీటు ఇప్పించాలనుకున్నా అధిష్టానం అందుకు ఒప్పుకోలేదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని మెప్పించేలా చేసుకోవడానికి వైఎస్‌కు చాలా సంవత్సరాలు పట్టింది. ఆయన చనిపోయిన తర్వాత అధిష్టానం ఆయన కుమారుడిపై కేసులు పెట్టించేందుకు కూడా వెనుకాడలేదు. కాని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాలుగేళ్లలోపే పీసీసీ అధ్యక్షుడు కావడం, ఆ తర్వాత నాలుగేళ్లకే ముఖ్యమంత్రి కావడం, రాజ్యసభ సీటు విషయంలోనే కాదు, చాలా అంశాల్లో అధిష్ఠానం ఆయన మాటలకు తలొగ్గేలా చేసుకోవడం వెనుక విజయ రహస్యం ఏమిటి?

తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఎంత రాజకీయ ప్రాముఖ్యత ఉన్నదో, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ రాజ్యసభకు పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నదని చెప్పక తప్పదు. ఒకటి మారిన కాంగ్రెస్ అధికార సంస్కృతిని సూచిస్తే రెండవ పరిణామం దేశమంతటా విస్తరిస్తున్న బీజేపీ రాజకీయ అధిపత్య సంస్కృతిని ప్రతిబింబిస్తోంది. బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న, ఎన్డీఏ కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన నితీశ్‌కుమార్ సీఎం పదవిని వదులుకోవడంపై ఆ పార్టీ నేతలు ఇప్పటికీ దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేదు. జనతాదళ్(యు) పార్టీ అంతర్గత సమావేశాల్లో పలువురు ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించారు. నితీశ్‌కుమార్ 1 అన్నేమార్గ్ నివాసం బయట ఉన్న పార్టీ కార్యాలయాన్ని జేడీ(యూ) కార్యకర్తలు ధ్వంసం చేశారు. నితీశ్ రాజీనామా వెనుక అజ్ఞాత కుట్రదారులు ఉన్నారంటూ నినాదాలు చేశారు. నిన్నమొన్నటి వరకూ నితీశ్ కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ ఊహించలేదు. పైగా నితీశ్ పలు సందర్భాల్లో వారసత్వ రాజకీయాలను తీవ్రంగా విమర్శించారు. తన ఇష్టప్రకారమే రాజ్యసభకు రావాలనుకుంటున్నానని నితీశ్ ఎన్ని చెప్పినా ఆయన ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడం సహజంగా జరిగిన పరిణామం కాదని ప్రస్తుతం దేశ రాజకీయాలు నడుస్తున్నతీరు గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోంది.

నిజానికి నితీశ్ పాట్నాను వదులుకుని ఢిల్లీకి రావడానికి అవసరమైన స్క్రిప్టు బీజేపీ ఎప్పటి నుంచో రచిస్తోందని తెలుస్తోంది. ఫిబ్రవరి చివరి వారంలో హోంమంత్రి అమిత్ షా సీమాంచల్ ప్రాంతంలో మూడు రోజుల పాటు జరిగిన పర్యటనలో పార్టీ నేతలతో జరిపిన కీలక చర్చల తర్వాత ఈ మేరకు నిర్ణయం జరిగిందని, మధ్యవర్తుల ద్వారా నితీశ్‌తో సంప్రదింపులు జరిపి తప్పుకోక తప్పదని తేల్చారని రాజకీయ కథనాలు వచ్చాయి. అయితే హిందీ బెల్ట్‌ను పూర్తిగా వశపరుచుకున్న భారతీయ జనతా పార్టీ బిహార్‌ను కూడా పూర్తిగా కైవశం చేసుకోవాలని ఎప్పటి నుంచో వ్యూహరచన చేస్తోంది. బిహార్‌ను పూర్తిగా సైద్ధాంతికంగా స్వాధీనం చేసుకునేందుకు బీజేపీ పావులు కదిపినందువల్లే ఈ పరిణామం జరిగిందని, తద్వారా మొత్తం ఉత్తర భారతంలో అధికార రాజకీయాలను తన పట్టులోకి తీసుకు రాగలిగిందని అనేక మంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 18శాతం ముస్లింలు, బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్న బిహార్‌ను హిందూత్వ, జాతీయవాదం విషయంలో ప్రయోగశాలగా మార్చాలని బీజేపీ భావించడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిణామం ఒక రకంగా రక్తరహిత తిరుగుబాటు అని అభివర్ణించినవారు కూడా ఉన్నారు. మండల్ రాజకీయాల మూలంగా బిహార్‌లో పెల్లుబుకిన సామాజిక శక్తుల్లో భాగంగా. సోషలిస్టు నేత కర్పూరీ ఠాకూర్ శిష్యులైన లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ తమను ఎవరూ విస్మరించలేని శక్తులుగా ప్రభవించారు. వెనుకబడిన వర్గాలకు ఒక గౌరవం కల్పించారు.అద్వాణీ నిర్వహించిన రామ్ రథయాత్రను లాలూప్రసాద్ అడ్డుకున్న బిహార్‌లోనే బీజేపీ అధికారంలోకి రావడానికి చారిత్రక ప్రాధాన్యత ఉన్నది. ఈ చారిత్రక ప్రాధాన్యతకు వీలుకల్పించిన నితీశ్‌కుమార్ బీజేపీ కోసం తన పదవిని వదులుకోవడం మొత్తం దేశంలో జరిగే కీలక పరిణామాలకు కూడా నాంది కావవచ్చని విశ్లేషించేవారు కూడా ఉన్నారు.

దేశంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా 1988లో వీపీసింగ్ నాయకత్వంలో ఉద్భవించిన జనతాదళ్‌కు ఒక చరిత్ర ఉన్నది. 1989లో తెలుగుదేశం భాగస్వామిగా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో అది కీలకపాత్ర పోషించింది. 1991లో అది మూడో అతిపెద్ద పార్టీగా అవతరించింది. పీవీ అనంతరం ఢిల్లీలో యునైటెడ్ ఫ్రంట్ సర్కార్‌లో కూడా జనతాదళ్‌దే కీలక భాగస్వామ్యం. ఆ తర్వాత అది ముక్కలు చెక్కలైనా ఒడిషాలో బిజూ జనతాదళ్, కర్ణాటకలో జనతాదళ్(ఎస్), బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్(యూ) రూపేణా అస్తిత్వం నిలుపుకుంది. కాని ఇప్పుడు బిహార్‌లో జనతాదళ్(యూ) అధికారాన్ని బీజేపీకి అప్పగించడం మొత్తం జనతాదళ్ చరిత్రకు అంతిమ ఘట్టంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒడిషా, కర్ణాటకలో జనతాదళ్ వర్గాలు అస్తిత్వం కోల్పోయేందుకు బీజేపీ అవలంబించిన రాజకీయ వ్యూహాలు చరిత్ర పుటల్లో నమోదు అయ్యాయి. పాత జనతాదళ్‌లో భాగమైన లాలూప్రసాద్ యాదవ్ అవినీతి కేసుల్లో ఇరుక్కుని రాజకీయ విరమణ చేశారు. రాంవిలాస్ పాశ్వాన్ మరణించారు. నితీశ్ నేతృత్వంలోని జనతాదళ్(యూ) చరమఘట్టం ఇపుడే ప్రారంభమైంది.గత ఏడాది జరిగిన బిహార్ ఎన్నికలు పూర్తిగా నితీశ్ నాయకత్వంలోనే జరిగాయి. తొలుత నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ వెనుకాడినప్పటికీ తర్వాత రాజీపడాల్సి వచ్చింది. 'పచ్చీస్ సే తీస్ (2025 నుంచి 2030 వరకు), ఎక్ బార్ ఫిర్ నితీష్' అన్న నినాదంలో ఎన్నికల బరిలో ప్రవేశించారు. కాని మరో నాలుగేళ్లుండగానే, నాలుగు నెలల్లోనే నితీశ్ పాలనకు స్వస్తి పలికారు. అమిత్ షా స్వయంగా దగ్గరుండి రాజ్యసభకు నితీశ్‌తో నామినేషన్ వేయించారు.నిజానికి బీజేపీకి 2020, 2025 ఎన్నికల్లో జేడీ(యూ) కంటే ఎక్కువ సీట్లు వచ్చినప్పటికీ నితీశ్ రాజకీయ అవసరం రీత్యా ఆయననే ముఖ్యమంత్రిగా కొనసాగించింది.

# ప్రధాని మోడీతో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య భేటీ

బీసీల సమస్యలపై అరగంటపాటు చర్చ – మనవళ్లతో సరదాగా గడిపిన ప్రధాని రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాదాపు అరగంటపాటు ప్రధానమంత్రి తో బీసీల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. భేటీ సమయంలో కృష్ణయ్య కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. కృష్ణయ్య మనవడు రిషి నందన్, రిత్విక్ నందన్ మరియు మనవరాళ్లు అక్షర, కృతికలతో ప్రధానమంత్రి సుమారు 20 నిమిషాల పాటు సరదాగా గడిపారు. పిల్లలతో మాట్లాడి, ఆడుతూ వారికి ప్రోత్సాహం ఇచ్చారు. ఈ సందర్భంగా మనవడు గీసిన ప్రధానమంత్రి చిత్రాన్ని రిషి నందన్ ప్రధానికి బహుకరించగా, మనవరాలు అక్షర గీసిన చిత్రాలను కూడా ప్రధానమంత్రికి అందజేశారు. 50 సంవత్సరాలు పోరాడావు. బీసీ ఉద్యమాన్ని కుమారుడికి అప్పగించు" ప్రధాని సూచన బీసీల సమస్యలపై చర్చ జరుగుతున్న సమయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ మాట్లాడుతుండగా ప్రధానమంత్రి మధ్యలో జోక్యం చేసుకుని కృష్ణయ్యను ఉద్దేశించి మాట్లాడారు. "మీరు గత 50 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారు. మీరు అలసిపోలేదా? ఇప్పుడు బీసీ ఉద్యమాన్ని మీ కుమారుడికి అప్పగించండి" అని ప్రధాని సూచించారు. కృష్ణయ్య కుమారుడు శక్తివంతుడని, తెలివైనవాడని, సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రతిభావంతుడని, ఉద్యమాన్ని ముందుకు నడిపే ధైర్యం మరియు సామర్థ్యం అతనికి ఉందని ప్రధాని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రికి బీసీల డిమాండ్ల వివరాలు ఈ సందర్భంగా కృష్ణయ్య ప్రధానమంత్రి దృష్టి బీసీలకు సంబంధించిన పలు ముఖ్యమైన డిమాండ్లను తీసుకువచ్చారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. ప్రతి బీసీ కుటుంబానికి రూ.20 లక్షల వరకు 80% సబ్సిడీ రుణాలు ఇవ్వాలి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని విస్తరించి అర్హులందరికీ వర్తింపజేయాలి. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి కేంద్ర విద్యా, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు 27% మంది 56% కు పెంచాలి. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఉన్న క్రీమీ లేయర్ విధానాన్ని తొలగించాలి బీసీల కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి.ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక బీసీ చట్టం తీసుకురావాలి ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి కేంద్ర బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి. బీసీ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలను సాచురేషన్ విధానంలో అమలు చేయాలి. రాష్ట్రాలు అమలు చేసే బీసీ సంక్షేమ పథకాలకు 60% మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలి జాతీయ బీసీ కార్పొరేషన్ ద్వారా కుల వృత్తులకు సబ్సిడీ రుణాలు అందించాలి. కేంద్ర ప్రభుత్వ శాఖలు మరియు పీఎస్ యూలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి బీసీలకు సమాన ప్రాతినిధ్యం అవసరం ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలు, సామాజిక వర్గాలకు వారి జనాభా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో 56 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటివరకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని తెలిపారు. ప్రపంచంలో అణచివేతకు గురైన వర్గాలకు అన్ని రంగాల్లో వాటా ఇచ్చి అభివృద్ధి చేసిన ఉదాహరణలు ఉన్నాయని, కానీ మన దేశంలో పీడిత వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడంలో ఇంకా వెనుకబాటుతనమే కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.బీసీ డిమాండ్లు న్యాయమైనవే ప్రధాని హామీదశలవారీగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, బీసీలకు పూర్తి స్థాయి న్యాయం జరిగేలా ఈ డిమాండ్లను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాని తెలిపారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. ప్రతి బీసీ కుటుంబానికి రూ.20 లక్షల వరకు 80% సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని విస్తరించి అర్హులందరికి వర్తింపజేయాలి. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. కేంద్ర విద్యా, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు 27% నుండి 56% కు పెంచాలి. విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లలో ఉన్న క్రీమీ లేయర్ విధానాన్ని తొలగించాలి. బీసీల కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక బీసీ చట్టం తీసుకురావాలి. ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ల కల్పించాలి,సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి. కేంద్ర బడ్జెట్ లో బీసీల అభివృద్ధికి రూ.2 లక్షల కోట్లు బీసీల డిమాండ్లపై స్పందించిన ప్రధానమంత్రి అవి న్యాయమైనవేనని పేర్కొన్నారు. కేటాయించాలి అని కృష్ణయ్య పేర్కొన్నారు.

# విద్య అందరికీ అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది

ఫోరమ్ ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా విధానం 2026" అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ లో అర్బన్ నక్సల్స్, మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు ఎక్కువగా ఉన్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆరోపించారు. అలాంటి భావజాలం ఉన్నవారితో తెలంగాణ విద్యా విధానం –2026" పేరిట రిపోర్ట్ తయారు చేయించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. విద్యార్థులపై వామపక్ష భావజాలాన్ని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉన్నాయని ఆయన అన్నారు. ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో "తెలంగాణ విద్యా విధానం – 2026" అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మల్క కొమురయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యా రంగానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు విద్యావేత్తలు, నిపుణులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్లు ప్రొఫెసర్ టి. పాపిరెడ్డి, ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. తిరుపతి రావు, ఎస్సీఈఆర్టీ మాజీ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ పి. మురళి మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ ఇటీవల విద్యా కమిషన్ తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్ ను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన విషయాన్ని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యా విధానం తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో.. విద్యా విధానం లక్ష్యం రాష్ట్రంలో అక్షరాస్యత పెంపు, విద్యార్థులను ఉన్నత విద్య వైపు దారి చూపేలా ఉండాలని సూచించారు. కాని తెలంగాణలో విద్యా వ్యవస్థ గత బీఆర్ఎస్ పాలనలోనే పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అదే పరిస్థితి కొనసాగుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అర్హత కలిగిన బీఈసీ టీచర్లు ఉన్నప్పటికీ వారికి సరైన అవకాశాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. టీచర్లకు జీతాలు చెల్లింపుల్లో ఆలస్యం, ప్రమోషన్లలో జాప్యం, విద్యా పరిపాలనలో డీఈవోలు, ఎంఈవోల స్థాయిలో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ –2020లో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని, రైట్ టు ఎడ్యుకేషన్ అమలుపై కూడా కేంద్ర విధానంలో స్పష్టమైన సూచనలు ఉన్నాయని రాంచందర్ రావు గుర్తు చేశారు. అయితే రాష్ట్ర విద్యా కమిషన్ సూచనలు వివాదాస్పదంగా మారాయని తెలిపారు. నూతన విద్యా విధానంలో మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని, భారతీయ సంస్కృతి, విలువలను ప్రతిబింబించే విధంగా విద్యా విధానం ఉండాలని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్టులో సంస్కృతాన్ని తొలగించాలని సూచించడం సరైంది కాదని, సంస్కృతం ప్రాచీన భాషగా దేశ సంస్కృతిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సంస్కృతాన్ని తొలగించే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. ట్రైబల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలను తొలగించాలనడం కూడా అభ్యంతరకరమని అన్నారు. ప్రభుత్వ టీచర్ల జీతాల్లో కోత విధించాలని కమిషన్ సూచించిందన్న ప్రచారం సరికాదని, టీచర్ల జీతాలు తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచన తప్పుదారి పట్టించేదని విమర్శించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లాలో కనీసం ఒక ప్రభుత్వ పాఠశాలలో 10. మందికి తక్కువ లేదా జీరో విద్యార్థులు ఉన్న పరిస్థితి ఉందని తెలిపారు. 2024 తెలంగాణ విద్యా విధానం - 20262 రౌండ్ టేబుల్ సమావేశాలో రాష్ట్రంలో 5,021 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ప్రస్తుతం అవి 2,023కి తగ్గిపోయాయని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ విద్యా వ్యవస్థ తీవ్ర వైఫల్యాన్ని ఎదుర్కొంటోందని ఆయన విమర్శించారు. తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు తయారుచేసేటప్పుడు విద్యావంతులు, విద్యా నిపుణులతో సరైన సంప్రదింపులు జరపలేదని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ టి. తిరుపతి రావు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. విద్యాభివృద్ధికి తోడ్పడాల్సిన కమిషన్ సూచనలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేసేలా ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో సుమారు 80 శాతం వరకు టీచర్ల ఖాళీలు ఉన్నాయి... వెంటనే నియామకాలు । చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఒకవైపు యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లను రిక్రూట్ చేయాలని చెబుతూనే... మరోవైపు స్కూల్స్ లో టీచర్ల జీతాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పడం సరికాదన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ –2020 వెనుక విస్తృత పరిశోధన, శ్రమ ఉంది.

# కేంద్ర మంత్రులకు మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ

తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు ఈ మేరకు మంగళవారం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లకు మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కేంద్రం దయ కాదు.. తెలంగాణ హక్కు తెలంగాణ ప్రజలు పనులు చెల్లిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదు.. పార్లమెంట్ లో జరుగుతున్న కేంద్ర బడ్జెట్ చర్చ లో తెలంగాణ కి. సంబంధించిన రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్ట్ లు పై కేంద్ర మంత్రులు బండి రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ సంజయ్, కిషన్ రెడ్డి లు చర్చించాలి. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతి బడ్జెట్లో భారీగా నిధులు కేటాయిస్తున్నారు మేము దానిని వ్యతిరేకించడం లేదు.. ఆ రాష్ట్రానికి కేటాయిస్తున్న బడ్జెట్ లో సగం నిధులైన కేంద్రం తెలంగాణకి ఇవ్వాలి. ఎన్నికలు, రాజకీయాలు వేరు రాష్ట్ర అభివృద్ధి పై వివక్ష వద్దు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కేంద్రంతో కొట్లాడి రాష్ట్రానికి నిధులు సాధించాలి. తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లను ఇంకా విస్మరించడం తగదు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య స్ఫూర్తిని లక్ష్యాన్ని గౌరవిస్తూ రాష్ట్రాలకు పన్నుల వాటలో న్యాయం చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్రం తన వాటాను తగ్గించుకుంటుంది. తద్వారా రాష్ట్రాల మీద భారాలు మోపుతున్నారు. ఇది సరికాదు. కేంద్ర ప్రయోజన పథకాల్లో కేంద్ర వాటా 90% ఉండే విధంగా పునరుద్ధరించాలి.కిసాన్ సమ్మాన్ నిధి, సామాజిక పెన్షన్లు గత పదిహేనులుగా నామమాత్రంగా ఇస్తున్నది కేంద్రం. ఆయా మొత్తాలను పెంచాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించాలి.. 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ కు ఒక్క పెద్ద ప్రాజెక్ట్ కూడా ఇవ్వలేదు..

దేశంలో ఉన్న 29 రాష్ట్రం లో ఇపుడిపుడే పురుడుపోసుకున్న తెలంగాణ కు కేంద్రం చేయుతనందించాలి. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్--2 24,000 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది దీనికి కేంద్రం 50% నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందిముసి నది పునరుద్ధరణ ప్రాజెక్ట్ అభివృద్ధి నది శుద్ధి, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కోసం కేంద్ర సహాయం రాష్ట్ర ప్రభుత్వం కోరుతుంది.. రీజినల్ రింగ్ రోడ్ : హైదరాబాద్ చుట్టూ 330 కి.మీ భారీ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కొంత అనుమతి వచ్చినా, దక్షిణ భాగం ఇంకా పెండింగ్లో ఉంది..

## కరీంనగర్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన

# మంత్రి పొన్నం ప్రభాకర్..

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 11.

డంపింగ్ యార్డు వల్ల కరీంనగర్ పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన మంత్రి పొన్నం ప్రభాకర్..కరీంనగర్ పట్టణ ప్రజల ఇబ్బందులు పడుతున్న దృశ్య చొప్పదండి సభలో కరీంనగర్ డంపింగ్ యార్డు తరలిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..కరీంనగర్ డంపింగ్ యార్డు శాశ్వతంగా తరలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈరోజు డంపింగ్ యార్డు ద్వారా ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్వయంగా అక్కడికి వెళ్లి పర్యటించి తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కమిషనర్ ప్రఫుల్ దేశాయి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కార్పొరేటర్ అంజన్ కుమార్, పలువురు కార్పొరేటర్లు ,ఇతర ముఖ్యనేతలుమంత్రి పొన్నం ప్రభాకర్ పెద్ద నగరాల్లో చెత్త సేకరణ వ్యర్థాల తరలింపు సమస్యగా మారింది..గతంలో



కేంద్ర మంత్రి కట్టర్ కరీంనగర్ కి వచ్చినప్పుడు కరీంనగర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నటువంటి అనారోగ్యాలకు కారణం అవుతున్న డంపింగ్ యార్డ్ తరలించాలని విజ్ఞప్తి చేశాం..ఇటీవల ముఖ్యమంత్రి చొప్పదండి వచ్చినప్పుడు కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్య స్థానిక జిల్లా నేతలము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం.. ఆయన సభా వేదిక మీద నుండి కరీంనగర్ ప్రజలను ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చారు..కరీంనగర్ నుండి తరలించిన డంపింగ్ యార్డ్ వరంగల్ కరీంనగర్ మధ్యలో ఏర్పాటు చేస్తామని తెలిపారు..డంపింగ్ యార్డ్ మేనేజ్మెంట్ విషయంలో ఇబ్బందులు లేకుండా రెండు నగరాల మధ్య ఎవరికి ఇబ్బందులు లేకుండా ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం..ఈరోజు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కమిషనర్ కార్పొరేటర్లు కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది కరీంనగర్ స్మార్ట్ సిటీ లో వేస్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి సరైన చర్యలు తీసుకోలేకపోయారు..ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ఈరోజు డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపులో డైలీ వచ్చే వేస్ట్ మేనేజ్మెంట్... ఇప్పటికే స్టోర్ అయిన వేస్ట్ మేనేజ్మెంట్ ఎలా తరలించాలని దానిపై ఒక విధానాన్ని తీసుకుంటాం..ఒక స్వచ్ఛంద సంస్థ చెత్త తరలించడానికి ముందుకు వస్తున్నారు..ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రజాప్రతినిధులను అధికారుల బాధ్యత తీసుకున్నాం ..డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ ప్రజల శ్వాసకోస ఇబ్బందులతో పాటు , అనేక వ్యాధులు సంభవిస్తున్నాయి..40 సంవత్సరాలుగా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ ను ఇప్పటికిప్పుడు తరలించేందుకు ఒక రోజులో అయ్యేది కాదు.. సంవత్సరంలోపు పూర్తి స్థాయిలో తరలిస్తాం..రాజకీయాలకతీతంగా అధికారంలో ఉన్న పార్టీ ప్రజా ప్రతినిధులుగా ముఖ్యమంత్రి హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపుకు చొరవ తీసుకుంటాం..డంపింగ్ యార్డ్ తరలించే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుంది

# ప్రత్యేక వైద్య శిబిరాలు పై అవగాహన ప్రారంభం

- గ్రామ ప్రజలకు ప్రభుత్వం ఆరోగ్య సేవలు
- మాతా శిశు కిషోర్ బాలికల వృద్ధుల సేవలు
- గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 11 ముస్తాబాద్





రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ , ఉప సర్పంచ్ కోల కృష్ణ, డాక్టర్ ఆఫీజ వార్డు సభ్యులు పాల్గొన్నారు. అలాగే మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది మరియు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించి, ఆరోగ్య సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.

# పిల్లలకు పనులు నేర్పించడం ఎందుకు ముఖ్యం

మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి మర్చి 11

"చదువు ఒక్కటే ముఖ్యం కాదు, ఇంట్లో చిన్న చిన్న పనులు నేర్చుకోవడం కూడా చాలా అవసరం" అని నొక్కి చెప్పారు. దీనివల్ల కలిగే ప్రయోజనాలు మరియు ఆమె సూచనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: 1. జీవిత నైపుణ్యాలు ?కేవలం చదువు మాత్రమే పిల్లల భవిష్యత్తును నిర్ణయించదు. ఇంట్లో వంట చేయడం, కూరగాయలు కోయడం, లేదా పాత్రలు కడగడం వంటి ప్రాథమిక పనులు పిల్లలకు జీవితం పట్ల అవగాహనను కలిగిస్తాయి. క్రమశిక్షణ : ఒక కూరగాయను కోసి, వండి, అది భోజనం గిన్నెలోకి రావడానికి వెనుక ఎంత పెద్ద ప్రక్రియ ఉందో పిల్లలకు అర్థమవుతుంది. ఇది వారికి సహనాన్ని, పని పట్ల గౌరవాన్ని నేర్పిస్తుంది.?2. లక్ష్య సాధన ?ఒక పెద్ద లక్ష్యాన్ని సాధించాలంటే, దాన్ని చిన్న చిన్న అడుగులుగా విభజించుకోవాలి. ఇంటి పనులు పిల్లలకు ఈ "చిన్న అడుగుల" విలువను నేర్పిస్తాయి. చిన్న పనులు పూర్తి చేయడంలో వచ్చే సంతృప్తి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, పెద్ద లక్ష్యాలను చేరుకునేలా ప్రేరేపిస్తుంది. 3. సంబంధాల బంధం చాలా మంది తల్లిదండ్రులు "నువ్వు చదువుకో చాలు, ఏ పనీ చేయొద్దు" అని చెబుతుంటారు. కానీ, ఇలాంటి ధోరణి వల్ల పిల్లలు రేపు పెద్దయ్యాక ఇతర బాధ్యతలను మోయలేక, రిలేషన్షిప్ సమస్యలను ఎదుర్కొని విడిపోయే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. పనిలో పాలుపంచుకోవడం వల్ల ఒకరికొకరు సహాయం చేసుకోవడం మరియు బాధ్యతాయుతంగా ఉండటం అలవడుతుంది. 4. సబ్‌కాన్షియస్ మైండ్ మనం మాటల ద్వారా నేర్పించే దానికంటే, పనుల ద్వారా నేర్చుకునే విషయాలు పిల్లల సబ్‌కాన్షియస్ మైండ్ (అంతర్లీన మనస్సు)లో బలంగా ముద్రించబడతాయి. ?పని చేయడం వల్ల వచ్చే క్రమశిక్షణ, ఓర్పు మరియు సృజనాత్మకత వారి వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. పిల్లలకు చిన్నప్పటి నుండే బాధ్యతలు నేర్పించడం వారి భవిష్యత్తుకు పునాది వంటిది. నవీన్ నడిమింటి వైద్య నిలయం వారు కూడా పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం మరియు వ్యక్తిత్వ వికాసం గురించి కొన్ని ముఖ్యమైన సూచనలు అందిస్తుంటారు. 5. శారీరక శ్రమ – ఆరోగ్యానికి మూలం:నేటి కాలంలో పిల్లలు ఎక్కువగా ఫోన్లు, కంప్యూటర్లకే పరిమితం అవుతున్నారు. ఇంట్లో చిన్న చిన్న పనులు (ఉదాహరణకు: మొక్కలకు నీళ్లు పోయడం, ఇల్లు సర్దడం) చేయడం వల్ల.. శారీరక ధృడత్వం : పిల్లల్లో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది మరియు ఊబకాయం వంటి సమస్యలు రావు. కండరాల సమన్వయం : చిన్న పనులు చేయడం వల్ల వారి చేతులు, కళ్ళ మధ్య సమన్వయం పెరుగుతుంది. 6. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు: వంట గదిలో తల్లిదండ్రులకు సహాయం చేయడం వల్ల..ఆహారం ఎలా తయారవుతుందో తెలుస్తుంది. దీనివల్ల వారు జంక్ ఫుడ్ కంటే ఇంట్లో వండే పౌష్టికాహారం పట్ల ఆసక్తి చూపిస్తారు. ఆహారం వృధా చేయకూడదనే స్పృహ కలుగుతుంది. వయస్సుకు తగిన పనులు : పిల్లల వయస్సును బట్టి వారికి పనులు



అప్పగించాలి. మరీ కష్టమైనవి కాకుండా వారు చేయగలిగేవి ఇవ్వాలి. ప్రోత్సాహం:వారు చిన్న పని చేసినా మెచ్చుకోవాలి. దీనివల్ల వారు మరిన్ని బాధ్యతలు తీసుకోవడానికి ఉత్సాహం చూపిస్తారు.? ఆదర్శంగా ఉండండి : తల్లిదండ్రులు కూడా పనులు చేస్తూ ఉంటే, పిల్లలు మిమ్మల్ని చూసి సులభంగా నేర్చుకుంటారు. పిల్లలను ఒక క్రమ పద్ధతిలో పెంచడం వల్ల వారు భవిష్యత్తులో ఎటువంటి ఒత్తిడినైనా తట్టుకోగల మానసిక స్థైర్యాన్ని పొందుతారు.

# వీరన్నపేటలో స్వపరిపాలన దినోత్సవం.




మేకార్తి దినపత్రిక మార్చి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

బుధవారం రోజున ఎంపీపీఎస్ వీరన్నపేట లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. డీఈవో గా జి.అశ్విత్ డిప్యూటి డిఇఓ గా టి.ఉజ్జ్వల్ ఎం ఈ ఓగా కె.మన్విత్ హెచ్.యం గా పి.స్వరణ్ తేజ్ ఉపాధ్యాయులుగా సౌమ్య,ఐశ్వర్య,శ్రీనిధి,చైతన్య,అధిక బేగం హర్షవర్ధన్ వహరించారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగిటి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ గౌడ్ ఉప సర్పంచ్ బంగారిగల్ల కిరణ్,ఏ ఏ పీ సి చైర్మన్ కవిత,గ్రామ వార్డు సభ్యులు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.సర్పంచ్ మాట్లాడుతు విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి రావాలన్నారు.సర్పంచ్ 5వ తరగతి విద్యార్థులందరికి పరీక్ష ప్యాడ్లు స్వంతంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.యాదగిరి,కె ప్రభాకర్ రెడ్డి,పి.చంద్రమౌళి,జీవిత గార్లు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పాత్ర కీలకం:జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.





మేకార్తి దినపత్రిక, మార్చ్ 11 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి. ఫైరింగ్,రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంశలు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగం కూడా కీలక పాత్ర పోషిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తోందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు అభినందించారు. సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ (మోబిలైజేషన్) ముగింపు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన సాయుధ దళాల సమీకరణ కవాతు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు,సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పని చేస్తోందని, అదే ఉత్సాహంతో భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మొనియల్ డ్రిల్, గార్డ్ మౌంటింగ్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పికెట్స్, వీఐపీ బందోబస్త్ విధులు, ప్రిసనర్ మరియు క్యాష్ ఎస్కార్ట్ వంటి అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని, మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ శారీరక దారుఢ్యం కాపాడుకోవాలని ఎస్పీ సూచించారు. ఇందుకు మోబిలైజేషన్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన మరియు శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఎస్పీ గారు తెలిపారు. అంతకుముందు వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి సార్ధపూర్ బెటాలియన్ లో గల ఫైరింగ్ రేంజ్ నందు ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు.బి. శ్రీనివాస్. జి. వెంకటేష్.ఏ. ప్రియాంక.రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు. మనోజ్ కుమార్. బి. శ్రీనివాస్. డి. ప్రియాంక. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేష్

మేకార్తి దినపత్రిక , మార్చి, 11 వేములవాడ



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓ. వెంకటేష్, బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విప్‌ను కలిసిన సీఐ, వారికి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడానికి తన వంతు కృషి చేస్తానని సీఐ పేర్కొన్నారు. విప్ ఆది శ్రీనివాస్ ఆయనను అభినందిస్తూ, విధి నిర్వహణలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక.



సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫాబేగం ఖాజా ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో మరియు చావటి పీర్ల మసిద్ ప్రాంతంలో పనికిరాని పిచ్చి మొక్కలను చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగింది. అదేవిధంగా సైడ్ డ్రైనేజీ లు శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అనిల్ సిఏలు మమత లత మరియు మున్సిపల్ సిబ్బంది కృష్ణ జాను మరియు వార్డు ప్రజలు కొక్కుల సురేందర్ బాలరాజుతదితరులు పాల్గొన్నారు.

# గురువన్న పేట విద్యార్థులు విహార యాత్ర.



మేకార్తి దినపత్రిక మార్చి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
విజ్ఞాన విహార యాత్రలో భాగంగా గురువన్నపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హైదరాబాద్ లోని పలు ప్రదేశాలను సందర్శనకు తీసుకుపోవడం జరిగింది. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించే సాలర్జంగ్ మ్యూజియం, బిర్లా ప్లానిటోరియం,చార్మినార్, మక్కా మసీదు,ఎన్టీఆర్ గార్డెన్,అంబేద్కర్ విగ్రహం,సెక్రటేరియట్ వంటి పలు విజ్ఞాన కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్,గిరిబాబు,శ్రీకాంత్,అర్పిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కంగ్రాట్స్ వేమన్న ..
# మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



మేకార్తి దినపత్రిక మార్చి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి నివాసంలో జనగామ నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి పూల బొకే, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో జనగాం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు కేటాయించాలని కోరామన్నారు. కలిసిన వారిలో నియోజకవర్గ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, జనగామ మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్ ల తో పాటుగా చేర్యాల పట్టణ కాంగ్రెస్ నాయకులు కాటం సంజీవులు ఉన్నారు.

# కుసుమ రామయ్య పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

మేకార్తి దినపత్రిక, మార్చ్ 11 ప్రతినిధి



స్థానిక కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దాసరి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలికారు.?ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరిపెద్ది ఉమ, 29వ వార్డు కౌన్సిలర్ గెంట్యాల శ్యామల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలక దశ అని, క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు ఎదుర్కోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.?అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగణన పకడ్బందీగా పూర్తి చేయాలి





- ప్రతి ప్రభుత్వ పథకానికి ఈ గణన కీలకం
- రెండు దశల్లో జనగణన
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జనగణన 2027పై చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక మార్చి 11మార్చి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
జనగణన - 2027 ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 పై సెన్సెస్ ఫర్ వెల్ఫేర్ పేరిట ఈ నెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లుకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. సెన్సెస్ చట్టం 1948 రాజ్యాంగ ప్రకారం ప్రభుత్వం జన గణన చేపడుతుందని తెలిపారు. చార్జ ఆఫీసర్లుగా మున్సిపాలిటీలో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, అదనపు చార్జ ఆఫీసర్లుగా ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉంటారని వెల్లడించారు. ఎన్యూమరేషన్ బ్లాక్ లో దాదాపు 700 నుంచి 800 మంది ప్రజలు ఉంటారని తెలిపారు. ఎన్యూమరేటర్, సూపర్ వైజర్లుగా ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ఐదుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి మండలానికి ఒక టెక్నికల్ సహాయకులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొట్ట మొదటి స్వీయ జనగణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అని వివరించారు. ఈ విధానంలో ప్రజలే తమ వివరాలు పోర్టల్ ద్వారా నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. జిల్లా ప్రధాన గణన అధికారిగా కలెక్టర్, జిల్లా అదనపు గణన అధికారిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గణన అధికారిగా శ్రీనివాసాచారి ఉంటారని తెలిపారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం జనగణన అనేది చాలా కీలకమైన అంశమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. దీంతో ప్రతి ప్రభుత్వ పనికి సంబంధించి ఈ వివరాలు కీలకమని స్పష్టం చేశారు. జనగణనలో పాల్గొని అధికారులు బాధ్యతాయుతంగా తమ కేటాయించిన విధులను నిర్వర్తించాలని, వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. రోజువారి ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, సుమిత్ర హాజరై శిక్షణ ఇచ్చారు. శిక్షణలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి.

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్.
- సీపీఐ ఆధ్వర్యంలో కాళీ సిలిండర్ తో నిరసన.



మేకార్తి దినపత్రిక మార్చి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
యుద్దాల సాకుతో కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరల పెంపును విరమించుకోవాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలు పెంచడాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద జాతీయ రహదారిపై కాళీ గ్యాస్ సిలిండర్ తో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పన్నెండు సంవత్సరాల కాలంలో అనేకసార్లు వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ రూ. 60వేల కోట్ల భారాన్ని దేశ ప్రజలపై వేయడాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలన్నారుఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో ధరలను పెంచారన్నారు. విశ్వగురువుగా చెప్పుకునే ప్రధాని మోదీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని దుయ్యబట్టారు. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు సుంకోజు రజిత, డివిజన్ నాయకులు గూడెపు సుదర్శన్, బూరుగు సత్తయ్య, మల్లం అంజయ్య, గజ్జల సురేందర్, గూడెపు సంతోష, అందె యాదవ్వ, పద్మ, లచ్చవ్వ, రాములు, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.

మేకార్తి దినపత్రిక, మార్చ్ 11
గవర్నర్ నివాసం.. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ నూతన గవర్నర్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, శాసనసభ్యులు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అయితే.. ఇతర గవర్నర్ల మాదిరిగా కాకుండా.. ప్రతాప్ శుక్లా.. తన ప్రమాణ పత్రాన్ని పూర్తిగా తెలుగులోనే చదవడం విశేషం.

## ఎవరీయన?

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివప్రతాప్ శుక్లా వృత్తి రీత్యా న్యాయవాది. అయితే.. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత.. ఈ వృత్తిని వదులుకున్నారు. బీజేపీ వ్యవస్థాపన నుంచి ఆయన ఆ పార్టీలోనే ఉన్నారు. 1989 నుంచి ప్రజాప్రతినిధిగా కూడా పనిచేశారు1989 నుంచి 2012 వరకు ఆయన గోరఖ్ పూర్ రూరల్ ఎమ్మెల్యేగా వరుస విజయాలు దక్కించుకున్నారు. రాష్ట్రంలో ఏర్పడిన తొలి బీజేపీ ప్రభుత్వంలో ఆయన మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత.. రాష్ట్ర బీజేపీ సారథ్య బాధ్యతలు కూడా నిర్వహించారు. ఇక, 2016లో రాజ్యసభకు ఎంపీగా ఎన్నికయ్యారు. 2017 సెప్టెంబరు 3 నుండి 2019 మే 30 వరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా శుక్లా పనిచేశారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినప్పటికీ.. ఆయన నిమ్న వర్గాల అభ్యున్నతి, వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేశారన్న పేరుంది. 2023 ఫిబ్రవరి 13 నుండి హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల గవర్నర్ల బదిలీ ప్రక్రియలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ నుంచి తెలంగాణకు బదిలీపై వచ్చారు. మంచివిద్యావేత్తగా, ఆలోచనా పరుడిగా.. ఆయనకు పేరుండడం గమనార్హం.



# అంగన్వాడి సెంటర్ ను సందర్శించిన కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి.

మేకార్తి దినపత్రిక మార్చి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాల పట్టణంలోని మూడవ వార్డు అంగన్వాడి సెంటర్ ను మూడవవార్డ్ కౌన్సిలర్ కొమ్ము రాజేశ్వరి సందర్శించి చిన్న పిల్లల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పిల్లలకు అందవలసిన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని పిల్లల ఎదుగుదలలో అంగన్వాడి సెంటర్లు ఎంతో దోహదపడతాయని అలాగే పిల్లల స్థితిగతులను అవగాహన చేసుకోవడంలో నైపుణ్యం కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ లొ కావలసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ కు భూమి కేటాయించి పర్మినెంట్ బిల్డింగ్ కట్టియాలని అంగన్వాడి టీచర్ ఇమ్మడి రేణుక కౌన్సిలర్ ను కోరడం జరిగినది. సెంటర్లో అక్షరాభ్యాసం కౌన్సిలర్ రాజేశ్వరి చేయించడం జరిగినది ఈ సందర్భంగా ఆరోగ్య లక్ష్మి కమిటీని ఎన్నుకోవడం జరిగినది



# 1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు

- ఫ్లాట్ ఫర్ సేల్ అని బోర్డులతో మోసం చేస్తారు జాగ్రత్త
- వెంచర్లకు ఎటువంటి అనుమతులు ఉండవు సెక్రటరీ
- 1/70 యాక్ట్ తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు
- చుంచుపల్లి తండా పంచాయతీలో అక్రమ వెంచర్
- అక్రమ వెంచర్ల దందా అధికారుల మౌనం
- అనుమతులు లేని లేఅవుట్లతో సామాన్యులకు కుచ్చుటోపి
- నిబంధనలు గాలికి.. అమాయక ప్రజలకు కుచ్చుటోపి
- చుంచుపల్లి అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు




మేకార్తి దినపత్రిక మార్చి 11:
చుంచుపల్లి :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు ఉన్నాయ్ అంటూ అమాయక ప్రజలకు అంటగడుతున్న ప్లాట్లు. పైసా పైసా కూడా పెట్టుకుని పొంతంటే కల నెరవేర్చుకుందాం అనుకునే తరుణంలో రియల్ ఎస్టేట్ ముసుగులో అన్ని అనుమతులు ఉన్నాయ్ అంటూ నమ్మబలుకుతూ ఫ్లాట్లని అమ్మేస్తారు. ఇక అప్పటినుండి మొదలవుతాయి ఫ్లాట్ కొనుక్కున్న వారికి కష్టాలు. ఇల్లు కట్టుకుందామంటే అనుమతులు ఉండవు ఇంటి నెంబర్లు రావు. ఇదేంటని ప్రశ్నిస్తే తిరగబడతారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు ఎవరు కొనుగోలు చేసిన నష్టపోతారని చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ సెక్రటరీ తెలియజేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ కనీస అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, కనీస అనుమతులు లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లను ఏర్పాటు చేస్తున్నారు అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా, వారు కనీసం స్పందించకపోవడం వెనుక భారీ స్థాయిలో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చుంచుపల్లి తండా పరిసరాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ వెలుస్తున్న పలు వెంచర్లకు కనీస అనుమతులు లేవనేది బహిరంగ రహస్యం. పంచాయతీ సెక్రటరీ సైతం ఇదే చెప్తున్నారు కానీ ఫ్లాట్లు కొన్న అమాయకులు తర్వాత తెలుసుకుంటున్నారు. ఆకులు కాలాక చేతులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టు ముందు ఎవరు చెప్పినా వినకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తారు తర్వాత తలలు పట్టుకుంటారు అధికారుల చుట్టూ తిరుగుతారు కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. మాయమాటలతో సామాన్యులకు ముప్పు ఏర్పడుతుంది ఇక్కడ ప్లాట్లు కొంటే భవిష్యత్తులో రిజిస్ట్రేషన్లు కాక, సామాన్యులు అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంది. మౌలిక వసతులు కల్పిస్తామని నమ్మించి ప్లాట్లు అంటగడుతున్న వ్యాపారులు, తీరా అమ్మేశాక కనుమరుగవుతున్నారు. క్షేత్రస్థాయిలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నా, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పుడు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల మౌనం రియల్ మాఫియాకు వరంగా మారింది.? చుంచుపల్లి తండా పంచాయతీలో జరుగుతున్న ఈ అక్రమ భూ బాగోతంపై జిల్లా అధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అక్రమ వెంచర్లను గుర్తించి, వాటి ముందు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతన్నలకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్

- హామీలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

మేకార్తి దినపత్రిక మార్చి 11:
తెలంగాణ నూతన రాష్ట్రం ఏర్పాట్లు భాగంగా ప్రతిష్టాత్మకంగా రైతులకు ఆసరాగా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేసిన విషయం అందరికీ తెలిసిందే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో రైతు భరోసా నిధులను ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని




ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట మండల కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, సిపిఐ, సిపిఎం నాయకులు మల్లేష్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వులో రేసు కుక్కల భయానికి చెట్టు ఎక్కిన చిరుత

- ఫర్హాబాద్ వ్యూ పాయింట్ వద్ద పర్యాటకులకు వింత దృశ్యం

మేకార్తి దినపత్రిక మార్చి 11:



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని ఫర్హాబాద్ వ్యూ పాయింట్ వద్ద పర్యాటకులకు వింత దృశ్యం కనిపించింది. రెండు రేసు కుక్కలు (అడవి కుక్కలు) చిరుత పులిని వెంబడించడంతో ఈ ప్రాణ భయంతో పక్కనే ఉన్న చెట్టు ఎక్కింది. అయినా కూడా అడవి కుక్కలు ఆ చిరుత పులిని వదలకుండా చెట్టు పైకి ఎగురుతూ దానిని భయపెట్టాయి. అదే సమయంలో తెలంగాణ టూరిజం పేరుతో నడిపిస్తున్న టైగర్ సఫారీ కి వెళ్లిన పర్యాటకులకు ఈ అరుదైన సన్నివేశం కనిపించడంతో తమ కెమెరాలు వీడియోలు మరియు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకున్నారు. టైగర్ సఫారీ పర్యాటకులు వన్యప్రాణులను చూడడానికి వచ్చిన సమయంలో ఈ అరుదైన సన్నివేశం కనిపించడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద చోరీకి పాల్పడ్డ యువకులు

- రెండు రోజుల్లో ఏడు ఫోన్లు దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

మేకార్తి దినపత్రిక మార్చి 11:
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఏడు సెల్ ఫోన్లు దొంగిలించడం జరిగిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్ష సమయంలో ప్రగతి కాలేజ్ పక్కనే



ఉన్నటువంటి జిఎన్ఆర్ గీతాంజలి స్కూల్ ప్లే గ్రౌండ్ లో తమ వాహనాలను పార్కింగ్ చేసి స్కూటీ డిక్కీలో మొబైల్స్ ను ఉంచి పరీక్షకు హాజరై పరీక్ష పూర్తయిన తర్వాత వచ్చి చూస్తే స్కూటీ లో మొబైల్స్ కనిపించకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురై పక్కనే ఉన్నటువంటి జిఎన్ఆర్ గీతాంజలి స్కూల్ లోకి వెళ్లి సీసీ కెమెరాలు పరిశీలించగా నెంబర్ ప్లేట్ లేని ఒక స్కూటీపై ముగ్గురు యువకులు వచ్చి చిన్న రాడ్డు సహాయంతో స్కూటీ డిక్కీ ఓపెన్ చేసి 7 ఫోన్లను దొంగతనం చేసినట్లుగా కనిపిస్తుంది. విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రముఖులు స్థానికులు సూచించారు.

# మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు

- యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని అధికారుల సూచన

మేకార్తి దినపత్రిక మార్చి 11:
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రైతులకు సాగు అవసరాల కోసం నేడు మండల కేంద్రంలోని రెండు ప్రధాన సేవా కేంద్రాలలో యూరియా నిల్వలు అందుబాటులోకి రానున్నాయి. ఉదయం 10 గంటలకు డిసిఎంఎస్ రైతు సేవా కేంద్రంలో 270 బస్తాల




యూరియా అందుబాటులో ఉంటుందని అదేవిధంగా హాకా రైతు సేవ కేంద్రంలో 270 చాలా యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు స్టాక్ పరిమితంగా ఉన్నందున యూరియా బస్తాలు అవసరమైన రైతులందరూ నిర్ణీత సమయానికి యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇకపై యూరియా కొరత లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అధికార యంత్రాంగం వెల్లడించారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్

- నాణ్యత మైన ఆహారం మరియు విద్యను అందించాలని సూచన

మేకార్తి దినపత్రిక మార్చి 11:
నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం బాణాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ అకాస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడికి వచ్చేటటువంటి బాలింతలకు మరియు పిల్లలకు నాణ్యతమైన ఆహారాన్ని మరియు విద్యను అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా బాలింతలకు గుడ్ల పంపిణీ చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఒక నెలలో పది రోజులకు నీలం రంగు మరియు మరొక పది రోజులకు ఎరుపు రంగు, మరో పది రోజులకు ఆకుపచ్చ రంగుల ముద్రలతో ఉన్న గుడ్లు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేయడం



జరుగుతుందని బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశ్యా నాయక్, ఉప సర్పంచ్, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి టీచర్, వర్కర్లు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద టీజేఏసీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ కార్యక్రమం

ఉద్యమ కారులకు ఘనంగా నివాళులు అర్పించిన జేఏసీ రాష్ట్ర నేత శీను



మేకార్తి దినపత్రిక మార్చి 11:
హైదరాబాదులోని గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మిలియన్ మార్చ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారూ అనంతరం జరిగిన బహిరంగ సభలో పలువురు ఉద్యమ నాయకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరాం న్యూ డెమోక్రసీ గోవర్ధన్, సంధ్య ,విమలక్క అంబురాథోడ్ ,గొల్లపల్లి నాగరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరవలేమని తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి దిశగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 16న వేసవి కాలం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు గుర్తింపు ఇవ్వాలని ఇప్పటికే ఉద్యమకారులు హైకోర్టును ఆశ్రయించడంతో ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమ కారుల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ జేఏసీ రాష్ట్ర నేత శీను డిమాండ్ చేశారు.

# శ్రీ భాషిత పాఠశాల విద్యార్థి అబాకస్ లో అంతర్జాతీయ స్థాయి కి ఎంపిక




మేకార్తి దినపత్రిక మార్చి 11:
ఆర్మూర్ పట్టణం లో ని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థి అయినా వి. రిశ్విక్ (నాలుగవ తరగతి) అబాకస్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమైంది. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన అబాకస్ జాతీయస్థాయి పోటీలలో స్టార్ జూనియర్ లెవెల్ ఫోర్ లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యాడు. చిన్న వయసులోనే గణితంలో వేగంగా లెక్కలు చేయగల సామర్థ్యాన్ని చూపిస్తూ మంచి ప్రతిభను చాటుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ శ్రీ భాషిత పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు అబాకస్, సైన్స్ ఫెయిర్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడం మా ముఖ్య లక్ష్యం. మా విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు

- చీపురు పట్టి సిబ్బందితో కలిసి పని చేస్తున్న దమ్మపేట పంచాయతీ పాలకవర్గం

మేకార్తి దినపత్రిక మార్చి 11:



ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం దమ్మపేట పంచాయతీ పాలకవర్గ సభ్యులు చెత్త గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తేజరాణి పాల్గొని చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలం, పశువుల ఆసుపత్రి, వాసవి క్లబ్ ప్రక్కన గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన పాలక వర్గం సభ్యులు పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా చెత్త తొలగింపు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల క్లీనింగ్ మరియు ఇంటింటికీ తడి/పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, రూప రాంబాబు, చాట్ల శ్రీను, ఉయ్యాల లక్ష్మీనారాయణ, సిబ్బంది విజయ్, సింగ్, గణేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com